


ఆ వేళ మా వారెందుకో చాలా హుషారుగా వున్నారు.

ఒహుశా హైకోర్టు వాళ్ళు (your work is satisfactory) యువర్ వర్క్ ఈజ్ సాటిస్ ఫాక్టరీ అనుంటారు. లేకపోతే ఈ మధ్య మీ జుత్తు నల్లగా కని పిస్తోందని వాళ్ళ (additional



Judge) ఎడిషినల్ జడ్జీ అనైనా పెయింట్ అయిపోయుంటాడు.
ఉంటాడు. అదీ ఇదీ కాకపోతే అదేవిటో ఆయన కదో సరదా.
ఎవడో దిక్కుమాలిన సాక్షిని ఏ వకీలునీ ప్రశ్నలు వెయ్య
అల్లరి పెట్టేస్తే వాడు (faint) నివ్వరు, క్రాస్ ఎగ్జామిన్ (cross

examine) చెయ్యనివ్వరు. ఆర్గుమెంట్ (argument) చెప్పనివ్వరు.

రెండువైపుల ప్రశ్నలు తనే వెయ్యడం, ఆర్గుమెంట్ (argument) కూడా తనే చెప్పేసుకోవడం ఆయనికి సరదా. "ఆ వకీళ్లు బోలెడు డబ్బు పుచ్చుకుంటారు కదా, మీ కెందుకీ శ్రమ. హాయిగా వాళ్ళు చెప్పేదేదో విని రెండు ముక్కలు రాసి పోక' అని నాలాంటి వాళ్ళెవరైనా అంటే యుద్ధం చెయ్యనని నేలని చతికిల బడిన అర్జునుడి వేపు శ్రీ కృష్ణుడు చూసిన చూపొకటి చూసి వెంటనే గీతా బోధకి ఉపక్రమిస్తారు. కృష్ణుడి గీతకి అంతం ఉంది కాని మా వారి గీతకి అంతం లేదు. అదేవంటే "ఆ కృష్ణుడికేం తెలుసు నా మొహం! పిల్లగ్రర వాయించుకోడం ఆడపిల్లల్తో సరసాలాడ్డం తప్ప చేతనైతే ఒక్క సెషన్సు కేసు (sessions case) విచారించమను. చేతనైతే ఒక్క కేసులో ఒక్క సాక్షి చేత నిజం చెప్పించమను.. మొన్న మర్డర్ కేసులో చచ్చినవాడి కొడుకు అంతా తను చూసినట్టు చెప్పేస్తున్నాడు. వాడిస్తున్న ఖూనీ వివరాలు చూస్తుంటే వీడే చేశాడేమో ననిపించింది పాపం ఆ ముద్దాయి ప్లీడరు పాతకాలం మనిషి ముద్దాయి ఎప్పుడు కొట్టేడు? ఎక్కడ కొట్టేడు? అంటూ చచ్చు ప్రశ్నలు వేస్తూ వుంటే ఆ సాక్షి ముండాకొడుకు అతన్ని ఛెడీ ఫెడీ మని అబద్ధాలతో మూతి మీద కొట్టేస్తున్నాడు. ఇదిలాక్కాదని ఆ ప్లీడరుని ఆగమని నేను తలా తోకా ముడిపెట్టి రెండు ప్రశ్నలు వేసేసరికి ఆ సాక్షిగాడు ముందు మంచినీళ్లు అడిగేడు. మరో రెండు వేసేసరికి మంచినీళ్ళడగలేదు. మూర్ఛపోయేడు...." అంటారు.

"అయ్యో! తను కోర్టుకి వాడు సాక్ష్యం చెప్పడానికొస్తాడు కాని మూర్ఛపోవడానిక్కాదు." అంటే "రాస్కెల్ (Rascal!) మళ్ళీ పెళ్ళాం దగ్గిర కూడా జన్మలో అబద్ధం ఆడకుండా చేసేసేను వెధవని వాడి నోటికొచ్చిన కూతలు కూస్తే నమ్మడానికి. నేనేం జడ్జీననుకున్నావా? జడ్డి వెధవ ననుకున్నావా? ఒకడ్ని మూడు చెరువుల నీళ్ళు తాగిస్తే మరి వారంరోజులు ఎవడూ నోరు విప్పడు" అంటూ కాలరు సవరిస్తారు. మొదట్లో నేనూ సరదాకో, చిన్నతనం వల్లో అతనితో వాదించేదాన్ని కాని యిప్పుడు మానుకున్నాను. నా పనైతే చాలు ఎవరెలా పోతే నాకేం అన్న స్టేజ్ (stage) కొచ్చేసేను.

అసలు మా యింట్లో ఆయన్ని ఎవరూ ఎప్పుడూ ఏమీ అడగం. ఎందుకనంటే పొద్దున్నే అడిగితే "తెల్లారకుండా ఏమిటి వెధవ గోల! అయినా ప్రతిదీ నాతో చెప్పడం ఎందుకు? మీ యిష్టమొచ్చినట్టు ఏడవండి' అంటారు. పోనీ కోర్టుకు వెళ్ళే ముందు చెప్తే "ఐ టోల్డు యు సెవరల్ టైమ్సు నాట్ టు డిస్టర్బు మి విత్ యువర్ సిల్లీ థింగ్సు వెన్ ఐ గో

టు ది కోర్ట్ (I told you several times not to disturb me with your silly things when I go to the court" ) అంటారు. పోనీ సాయంత్రం చెప్తే "వచ్చి వచ్చి ఇంటికొస్తే ఓ కప్పు కాఫీ, ఓ సిగరెట్టూ పడేక "ఏవండీ. పెద్ద దాని ఫీజు కట్టాలి. ఏవండీ! చిన్నిగాడు సినిమా కెళ్తాడుట అని వెధవగోల కాన్ట్ యు మానేజ్ దీజ్ స్మాల్ థింగ్స్? (cant' you mange these small things?) లేకపోతే నువ్వేం గృహిణివి? చేతకాక పోతే సర్. ఐ ఆమ్ ది మోస్ట్ ఇన్ఎఫిషియంట్. ఇన్‌కాంపిటెంట్ హౌస్ వైఫ్-నాట్ హజిఫ్ (Sir, I am the most inefficient, incompetent house wife) అని కాయితం రాసి సంతకం చేసి యిచ్చి యిల్లు ఎలా నడుపుతావో చూసుకో" అంటారు. ఇంక రాత్రి పడుకోబోయేముందు - "అమ్మా. తల్లీ! నీకో నమస్కారం నీ బాబుకి పదివేల నమస్కారాలు. నోరు మూసుకు పడుకున్నావా. సరే. లేపోతే చెప్పు. కోర్టుకి పోయి పడుకుంటాను. పొద్దున్న నుంచి రాత్రి దాకా చిన్నదానికి ఫీజు కట్టాలి. పెద్ద దానికి పడిశం పట్టింది అంటూ వెధవ సమస్యలూ నువ్వూను దానికి పడిశం పడితే నేను చేసేదేముంది. నేనేం పడిశాన్నా అస్ప్రోనా? నోరు మూసుకు పడుకో" అంటారు.

పిల్లల పరీక్ష ఫీజులు, పడిశాలూ తప్ప నాకేం సమస్యలుంటాయి? నేనేం సినిమా హీరోనా? గోల్డామీర్ (Goldameir) నా? అంతకంటే పెద్ద సమస్యలుండడానికి దేశంలో జడ్జిలు అంతా ఇలాగే ఉంటారో లేక నా నోములపంట ఒక్కటి మాత్రం ఇంతో తెలియదు. ఏది ఎలా వున్నా మా ఇంట్లో ఎవరమూ ఆయన్ని అనవసరంగా ఏ విషయంలోనూ కదపం.

కాని ఇప్పుడు మాత్రం అతనితో సంప్రదించక తప్పదు. దేశంలో బంద్ మూలాన్ని పిల్లలు కాలేజీకి వెళ్ళి మూణ్నెల్లయింది. వాళ్ళ కాళ్ళు గుంట్లు పడి పోయాయి. అప్పో సప్పో చేసి కొన్న కారు చేతిలో వుంది. పెట్రోల్ బంక్‌లో అరువుంది. అంచేత ఏ ఊరైనా తప్పక వెళ్ళకపోతే పెళ్ళిళ్ళు కాకుండానే సన్యాసుల్లో కలిసిపోతామని పిల్లలు నాకు ఆ ఉదయం ఆఖరి వార్నింగ్ ఇచ్చేశారు.

అంచేత ఆవేళ నెమ్మదిగా ప్రారంభించేము ముందుగా మాంచి కాఫీ, ఓ సిగరెట్టు పాకెట్ సమర్పించుకొని." వచ్చే వారం శలవలు కదూ?" అన్నాను.

పనికట్టడంలో వేటకుక్కలాంటి వారు.

"ఏకా, మీ నాన్నకా?"

"మీకు"

"నువ్వు యిస్తున్నావా? మీ నాన్న యిస్తున్నాడా?"

కోర్టు విషయాలు మాటాడని టైములో

మా నాన్నని నన్ను కలిపిగాని, విడి విడిగా గాని చెప్పడం వారి హాబీ!"

"చాలా రోజులనుంచి ఎక్కడికీ వెళ్ళ లేదు. ఈ శలవలకైనా ఎక్కడికైనా పోదాం అని పిల్లలు ఒకటే గొల పెట్టే సున్నారు."

"అంటే నీకు పాపం యిష్టం లేదన్న మాట.

"పోనీ ఈసారి ఎక్కడికైనా పోదాం"

"మీ పుట్టింటికా!"

"సాగరో. మరే వూరో పోదాం అంటున్నారు."


"ఏం! మనియార్డరేమైనా వచ్చిందా మీ నాన్న దగ్గర్నించి?"

ఎంత చంపుకుందామనుకున్నా నాలో చేతకాని పౌరుషం చావనంటోంది. తర వాత తల వాచిపోయినా సరే ముందు గిరజుకుంటాను. "మా బావుంది. ముచ్చట. మీరూ, మీ పిల్లలూ వూర్లు తిరగడానికి మా నాన్న ఎందుకిస్తారు!"

"ఏమో! పాపం నా కూతురు పరమ చేతగాని దన్నటని కట్టుకొని తెగ కష్టాలు పడిపోతోంది. ఏదో కొంత విశ్రాంతి ఇద్దాం అనుకోవచ్చును. ఎంతైనా పితృ హృదయం కదూ పాపం!"

"బావో, రేవో చెప్పేస్తే మేకల్లోకి పోతానందిట వెనకటికెవర్తో. యస్. అర్. నో (yes or no) చెప్పేస్తే పోతాను. పని చేసుకోవాలి." లేచి నిల్చున్నాను. సీరియస్ నెస్ మొహం మీదకి తెచ్చుకొని అదే మామూలుగా అయితే "పోతే పో. అదిగేదానివి నీకే అంత తిక్కైతే నా కెంత వుండాలి. ఓ సరసం లేదు. పట్టు బంధలూ లేదు. ఒట్టి మానుని కట్టు కున్నాను." అని తనే లేచి పోయేవారు. ఇప్పుడు అలా లేవలేదు సరికదా రెక్క పుచ్చుకుని లాగి కుర్చీలో కూలేసి "కూర్చోవే బాల త్రిపురసుందరీ ఆడ దానికి ఒక్క పాతివ్రత్యం చాలదు పతి భక్తి కూడా వుండాలని ఎన్నిసార్లు చెప్పాలి? సరేకాని ఇంత చిన్న విషయాని క్కూడా నా సలహాలే కావాలా? యు అర్ ఎ గ్రాడ్యుయేట్ ఎండ్ ఎ రైటర్ you are a graduate and a writer నువ్వు. పిల్లలు అలోచించుకొని ఎక్కడి కంటే అక్కడికే పోదాం" అన్నారు నవ్వుతూ.

నేను అంతవరకూ ఆరోగ్యంగానే ఉన్నాను. కాని అప్పుడు నాకు ఏమిటో మా వారు రెండు మూడు ఆకారాలుగాను. నేల పైనా ఫేను కిందా కనిపించడం ప్రారంభించేయి. నాతో మాట్లాడుతున్నది యింకెవరో కాదు కదా? కాదు సందేహం లేదు. అధికార్లు యింకేదో ప్రమోషను యిస్తానన్నారేమో? కాని మొన్నే కదా ప్రమోషనొచ్చింది మళ్ళీ ఏమిటో? ఏమో అధికార్ల లీలలు ఎవరికి తెలుసు! అధి కార్ల లీలలు చిత్రమైన వైతే మావారి




లీలలు విచిత్రమైనవి. వారేవా అని మన యిష్టమొచ్చినట్టు మాట్లాడితే పిలక సాగిపోతుంది, అంచేత ఎంత చనువిచ్చినా నేను తీసుకోను. తిరిగి చస్తే కలలో కూడా హాస్యమాడను.

"మీరే ఏదో ఒకటి చెప్పండి మీరెక్కడికంటే అక్కడికే."

"ఔనే అపర సావిత్రీ. పాపం నా మాటంటే ఎంత గురి!"

నేను కుర్చీలోనుంచి లేచి పోయేను. అసలు మాటకి సమాధానం చెప్పకుండా అన్రోజులు ఏకబిగిని మాటాడుతారు. నేను నిజంగానే పోతున్నానని పసికట్టేరు.

"కూర్చో పాపం అలసిపోయావు అడిగి అడిగి. అయితే మన జగన్నాథం వూరు పోదాం ఏమంటావ్?"

'ఏ జగన్నాథం?'

"లోకంలో లక్ష జగన్నాథాలుండొచ్చు కాని నీకూ నాకూ తెలిసినది ఒక్కడే నా చిన్ననాటి ఫ్రెండ్ మనం పెళ్ళైన తర్వాత ఒక్కసారే వెళ్ళేం అదీ ఇద్దరు పిల్లలు పుట్టేక. ఇప్పుడు నలుగురయ్యేరు. కదూ మరో సారి వెళ్దాం. అరుగురయ్యేక మరో....

"నేను ఇంట్లోకి వెళ్ళిపోయేను. సర్రున. అక్కడే వుండి నేను రానని

వాదించి నెగ్గలేము ... వెళ్ళడానికి .... అమ్మో! అంతకంటే అడవికి పోతే నయం. పాకిస్తాన్ పోతే నయం జగన్నాధం మా వారి బెస్ట్ ఫ్రెండ్ కాబట్టి ఆయనకేం ఫర్వాలేదు. కానీ నా గతి పిల్లల గతి! ఇంతకీ జగన్నాథం రాక్షసుడూ కాడు రావణాసురుడూ కాడు. నిజం చెప్పాలంటే మా వారికంటే మంచివాడు. కాని అతని తండ్రి . అసలు కిథేనిటంటే,

## 2

పదిహేనేళ్ళ కింద ఒకసారి జగన్నాధం వూరువెళ్ళేం. అప్పుడు మాకు ఇద్దరే పిల్లలు. పావుగజం ఒకత్తీ అరగజం ఒకత్తీను. వాళ్ళది పల్లెటూరవడంవల్లా చుట్టూ, తోటలూ, పొలాలూ వుండడం వల్లా యీ వూరు కంటే ప్రశాంతంగా వుంటుందిలే అనుకున్నాం. మేము బస్సు దిగ్గానే మమ్మల్ని జగన్నాధమే రిసీవ్ (receive) చేసుకున్నాడు. రెండు రిక్షల్లో యిల్లు చేరేం. గుమ్మంలోనే ఒకాయన తెల్ల పంచా, తెల్ల లాల్చీతో ఉన్నాడు. లాల్చీ పీక దగ్గర గుండీ కూడా పెట్టేసుకున్నాడు భుజం మీద తువ్వాలు అలంకారంగా వుంది. అతనే జగన్నాథం తండ్రి రామారావుగారట. మనిషిని చూస్తే నలభై ఏళ్ళుంటాయో మోననిపించింది. కాని జగన్నాధానికే ముప్పై దాటేయి అప్పటికి ఇనప గునపం వీపుకు కట్టేసుకున్న వాడిలా రామారావు మంచి ఎరెక్టు (erect)గా వున్నారు. కుశల ప్రశ్నలయ్యేక లోపలికెళ్ళేం. మాకోసం ప్రత్యేకంగా మేడమీద గది కేటాయించేరు. జగన్నాథం మా వారు చిన్నప్పటినుండి ప్రాణ స్నేహితులు. యింకేం వారం రోజులూ హాయిగా బతకొచ్చు అనుకున్నాను. పొద్దున్నే పిల్లల కోసం తెల్లారకుండా లేవడం. ఆదరా బాదరా పరిగెత్తి వంట చేయడం అంతా రన్నింగ్ రేస్ (running race) లా వుంటుంది మా ఇంట్లో! ఈ వారం ఏ బాధా వుండదు. నిద్ర వచ్చినప్పుడు పడుకోవచ్చు ఆకలేసినప్పుడు అన్నం తినొచ్చు పైగా నాకొక తీరని కోరికొకటుండేది. రోజూ నా కాఫీ నేనే కలుపుకొని తాగాలి. అలా కాకుండా నేను మొహం కడుక్కోగానే ఎవరైనా కాఫీ ఇస్తే పేపరు చదువుకుంటూ కాఫీ తాగాలని నా చిరకాల వాంఛ. అది యీనాడు తీరబోతోంది. న్యాయంగా ఏడాది కోసారైనా ఆడవాళ్ళకి ఈమాత్రం సెలవు యివ్వని మొగాళ్ళు వట్టి సెల్ఫిష్ ఫెల్లోస్ (Selfish fellows) ఆ రాత్రి హాయిగా పడుకున్నాను.

నిద్రలో ఎవరో పిలిచినట్టయి లేచి కూర్చున్నాను. మెట్లమీంచి కాబోలు జగన్నాథం చెల్లెలు సీత నన్ను పిలుస్తోంది. కళ్ళు తెరిచి చూద్దునూ! ఇంకా బాగా చీకటిగా వుంది. కొంపదీసి ఎవరికీ ఏమీ అవలేదు కదా! లేకపోతే ఇంత తెల్లవారు జామునే ఎందుకు లేపుతుంది? టైము చూసేను. ఇంకా నాలుగు కూడా కాలేదు,

గాభరాగా లేచి కిందకి వెళ్ళేను. ఏంకొంప మునిగి పోయిందోనని నన్ను చూసిన సీత "మొహం కడుక్కోండి ఒదిన గారూ" అంటూ బాత్‌రూమ్ చూపించింది. ఇందుకా యింత తెల్లవారకుండా లేపే సింది! మళ్ళీ ఎంత పరాయి పిల్లయినా ఆ అమ్మాయి మీద నాకు మహాకోపం వచ్చే సింది. మళ్ళీ పోయి పడుకుంటేనో. అప్పుడు గాభరాలో తెలీలేదు కాని చలికి కాళ్ళు కర్రలై పోయేయి. కర్రకాళ్ళ వాళ్ళలాగా ఒంగలేకపోతున్నాను. లాభం లేదు. నెమ్మదిగా జారేయాలి. ఇంతలో వాకిట్లో నూతిలోంచి నీళ్ళు తోడుతున్న చప్పుడు. "సీతా. ఆ అమ్మాయి లేచిందా? లేపు లేపు. తెల్లారకుండా లేస్తేనే ఆరోగ్యం. ఈ గాలి తగిల్తేనే మనిషి ఒళ్ళు గట్టిపడుతుంది. వాళ్ళ పిల్లల్ని, ఆక గాడ్ని. మీ అన్నయ్యని కూడా లేపు. వయసులో వున్న ఆడపిల్లవి కదా. చక చకా నడవక ఏమిటా యీడుపు నడక?" అన్న రామారావుగారి కేకలు వినిపించేయి అతను ఆ ఊరు ఎలమెంటరీ స్కూలు హెడ్‌మేష్టరు. మేష్టరవడంవల్ల ఎప్పుడూ ఎవరో ఒకరిని కేకలెయ్యడం అలవాటై పోయుంటుంది.

మళ్ళీ పడుకుందామన్న ఆలోచన విరమించి సీతని కేకేశాను, రాత్రి మా బేగ్ ఎక్కడ పెట్టారో చూడమని. అందులో టూత్‌బ్రష్, పేస్ట్ వున్నాయని. రామారావుగారివి పాము చెవులు "ఇది గోమ్మా! అమ్మాయీ నీ పేరేమిటన్నావ్? సుందరమ్మా. సరే సరే. నా మాటవిని వేపపుల్లతో పళ్ళు తోముకో. ఏముంది ఆ పేస్ట్‌లో అసలు ఈ కాలం వాళ్ళకి ఆరోగ్యం గురించిన ఆలోచన అసలు లేదు. మన పెద్ద వాళ్ళు చూడు మారేళ్ళు పైన బతికేవారు. అదీ ఎలా? పదేళ్ళ పిల్లాడి కంటే చురుగ్గా. మీరు చూడూ! ఒక్కరైనా సరిగ్గా నిల్చోగలుగుతున్నారా? అర గడియ కూర్చోగలరా? ఏబ్చే. లాభం లేదమ్మా. ఇక్కడున్న న్నాళ్లూ నా మాట విన్నావంటే తరవాత నీకే, అలవాటై పోతుంది. సీతా ఒదినకో వేప్పుల్ల యియ్యమ్మా" అంటూ ఆ పూట పాఠం ఆపి లోపలికెళ్ళేరు. నాకు ఆ వేపపుల్ల నోట్లో పెట్టుకోగానే వారం రోజుల కింద

---

తల్లి : ఏరా! సిగరెట్లు కాల్చటం ఏ ఎదవని చూసి నేర్చుకొన్నావురా?

కొడుకు : నాన్నను చూసమ్మా!

— పృథ్వీ వెంకటేశ్వర్లు, మానెలూరు.

తిన్న అన్నం కూడా వాంతి అయిపోతుం
దేమో ననిపించింది ఈ లోగా ఎప్పు
డొచ్చేరో మావారు నా వెనకాలే వేపపుల్ల
నములుతూ నవ్వుతున్నారు నన్ను చూసి.
ఈయన రాక్షసుడు లేఃపోతే చెరుకు
ముక్కనమిల్నట్టు ఎంత చక్కగా నములు
తున్నారో ఆ ముష్టి వేపపుల్ల? నేను
వెంటనే గబగబా అయిందనిపించేశేను
తరవాత స్నానం చేసినప్పుడు పేసుతో
తోముకోవచ్చునని

బోపీలే లేస్తే లేచేను. కొంచెం వేడి
వేడి కాఫీ తాగితే ఒంట్లో వెచ్చదనమన్నా
వస్తుంది అనుకుంటూ వంటింట్లోకెళ్ళి
కూర్చున్నాను. జగన్నాథం కల్లి ఏదోపని
చేసుకుంటున్నది. నన్ను చూసి అరగజం
పొడవున్న గ్లాసు తీసుకొచ్చి నా చేతి
కిచ్చింది. ఆ గ్లాసులో రమారమీ నిండా
పాలున్నాయి. గ్లాసు చురికిపోతోంది గబు
క్కున కిందపెట్టేసి 'పిల్లలింకా లేవ
లేదండీ'' అన్నాను అతి ఎపాలజిటిక్‌గా
(apologetic) నాకు కాఫీ ఎలా అడ
గడమో తెలీక. సీత కనిపించినా బావున్ను.
''పిల్లలకి వేరే వున్నాయిలే. ఈ పాలు
నీకే తాగు,'' అంటావిడ ఏంటిది? దగ్గిర
గ్గిర లీటరు పాలు. నేను తాగలాగపురుట్లో
తిప్పు చప్తే పాలు తాగనేః ఎప్పుడైనా
ఏడిచి మొత్తుకొని తర్వాత కాఫీ ఇస్తా
నన్న ప్రామిస్ తీసుకొని తాగేదాన్ని నాకేం
దారిః సమయానికి పిల్లలన్నా లేవలేదు.
మా వారికి సగం ఇచ్చేస్తే. 'వీళ్ళేరి
సీతా'' అన్నాను. అలా తిరిగొస్తానని
వెళ్ళేరండి. పరమ దొంగలు ఏ హోట
లుకో పోయి కాఫీ తాగేస్తారు. నే నసలు
కాఫీ తాగందే ఏ పనీ చెయ్యలేను. కాఫీ
మాట దేవుడెరుగు. ముందీ పాలుమాటే
ఏంటిః మా ఇక్కనైనా తెచ్చేను కాను.
మొత్తానికి పాల ఘట్టం గడిచిందనిపిం
చేను సగం తాగిమిగిలిన సగం గ్లాసు
కడిగే మిషమీద బాత్‌రూమ్‌లో పార
బోసేను అయినా యింకా తెల్లారలేదు.
ఇప్పటి కుంచీ ఏం చెయ్యడంః ''స్నానం
చేస్తారా?' అంది సీత నా ఆలోచనలు
తెలిసినట్టు మా యింట్లో నా స్నానం
పొద్దున్న పది గంటలకే. ఈ లోపున
ప్రపంచం మునిగినా నేను మునగను. ఈ
తెల్లవారు ఝామున స్నానం బాధ పడ
లేకే నా పెళ్ళికి పురోహితుడ్ని బతిమాలి
రాత్రి ముహూర్తం పెట్టించుకున్నాను.
అలాంటిది ఈ తెల్లారు ఝామున అరి
చెయ్యి కనిపించని ఈ చీకట్లో, మందుకు
కూడా నోరు తెరవలేని ఈ చలిలో
స్నానమా? తరవాత చేస్తానులే అనబో
యేను. ఆ ఇంట్లో అందరికీ నేనేవింటి
చేస్తానో ఏంటి తింటానో ముందుగానే
తెలిసేట్టుంది, వెంటనే రామారావుగారు
"చేస్తారా అనడుగుతావేమిటే అమ్మాయి.
చెయ్యక ఏం చేస్తారు స్నానాలు చేసి
ఇద్దరూ కలిసి ముగ్గులు పెట్టండి ఇంటికి.
ఒంటికి మంచిది.'' అనేసి మమ్మల్ని
కాపలాకే అన్నట్లు వాకిట్లోనే కుర్చీమీద

కూర్చున్నారు. ఆ కొంచెం సేపట్లోనే నా కొక విషయం అర్థమైంది ఆ ఇంట్లో అతని మాట సుగ్రీవాజ్ఞ.

అతనిది వళ్లో? చేకు ముక్కో? ఎప్పుడు చేసేసేదో స్నానం చేసేసి కొత్త పంచె కట్టుకొని వాకిట్లో కుర్చీలో బనియనైనా తొడుక్కోకుండా రంచన్ గా కుర్చీలో మేకు దిగ్గొట్టినట్టు కూర్చున్నాడు అంత కోపంలోనూ అతని సన్నివేడుం మెచ్చుకోకుండా ఉండలేకపోయేను ఆ సనాలు కూడా వేస్తాడు కాబోలు. అతను ఆసనాలు వేసినా. పిల్లి మొగ్గలు వేసినా నాకు ఒకటే నన్ను వెయ్యమనకుండా ఉంటేచాలు. వచ్చే జన్మలో ఇతగాడి కడుపున పుట్టమన్నా పుడలాను.

చేసేది లేక బట్టలు తీసుకొని బాత్ రూమ్‌లో పెట్టి "నీళ్ళు పొయ్యి ఎక్కడుంది సీతా! నీళ్ళు నేను తోడుకుంటాలే" అన్నాను. "నీళ్ళ పొయ్యి ఏటండి?" అంది రావణాసురుడు "యజ్ఞగుండం ఏది?" అనడుగుతే మునీశ్వరుడు ఆశ్చర్యపోయినట్టు ఆశ్చర్యపోతూ. "వేడి నీళ్ళు కావలా?" నాకప్పుడే వంట్లో వణుకు ప్రారంభించింది. "లేదండీ మేమంతా ఎప్పుడూ చన్నీళ్ళే చేస్తాం చన్నీళ్ళే ఆరోగ్యంట మా నాన్నగారు చెప్పేరు అదుగో ఆ టబ్ (tub) లో వున్నాయి" అని తలుపు చేరవేసి వెళ్ళిపోయింది ఆ పిల్ల ఆ పిల్ల అలవాట్లు అన్నీ ఈ ప్రకారమే ఉంటే గుమాస్తా గాడిని కట్టుకున్నా ఇల్లు ఇంద్రలోకం చేసేగలదు.

చీకటి బాత్ రూమ్‌లో నిలబడ్డాను చల్ల గచ్చు మీద అరికాళ్ళు కన్నాలు పడిపోతున్నట్టనిపించింది. శలవులూ వద్దు? విశ్రాంతీ వద్దు మా యింటికి పారిపోతే? ఈ చలిలో మంచులాంటి నీళ్ళ స్నానమా. అసలు నేను మళ్ళీ స్నానం చేసి బకెకి బట్ట కడితానా? నా ఖర్మ కొద్దీ జగన్నాథం భార్య ఊళ్ళో లేదు. పురుటికని పుట్టింటికి వెళ్ళింది లేకపోతే ఆవిడ్ని బతిమాలి నా




మట్టుకు దొంగ చాటుగానైనా గిన్నెడు వేన్నీళ్ళు పెట్టించుకొనే దాన్ని. ఏదైతే అదే అయిందని అరిచెయ్యి నీళ్ళల్లో పెట్టేను (electricity shock) ఎలక్ట్రిసిటీ షాక్‌లా కొట్టింది. తర్వాత నా అరిచెయ్యి ఉన్న ఫీలింగ్ పోయింది. అదే రోజు అక్కడ్నించి మకాం ఎత్తేసిపోతే నా శవాన్నే ఆ ఊరు నుంచి తీసుకెళ్ళాల్సి వుంటుంది. వారం రోజులు ఉందామని వచ్చి అప్పుడే వెళ్ళిపోవడం ఎలా? పెద్ద కడుపు నొప్పి వచ్చిందని పొద్దు ఎక్కగానే అబద్ధం ఆడితే. మా ఊరో, ఏ ఊరో డాక్టరు దగ్గరకి తీసుకు వెళ్తారు. ఈ ఆశ రాగానే అంతవరకూ చచ్చిపోయిన అరిచెయ్యికి మళ్ళీ ప్రాణం వచ్చింది. కాని అంతలోనే వళ్ళంతా చచ్చి పోయినట్టయింది. రామారావుగారు తానే వైద్యం చేస్తానంటే! చూపుకి అచ్చు ఆయుర్వేద వైద్యుడిలా ఉన్నాడు కూడా అంత చీకట్లోనూ జతను నాకు గజం పొడవున్న ఆవుదం గ్లాసుతోటీ తాటికాయంత లేహ్యం ముద్దలతోటీ కనిపించేడు. కాబట్టి కడుపు నొప్పి సాకు వదులుకున్నాను ప్రస్తుతం నేను చెయ్యవలసింది స్నానం. చెయ్యలేనిది స్నానం. అప్పుడు నేను చేసిన పాపం చెప్పినా పోదు. ఆవేళ మొదట అక్కడున్న వారం రోజులూ నేను స్నానం చెయ్యలేదు రోజూ బాత్‌రూమ్‌లో కూర్చోవడం. మొహం కాళ్ళూ చేతులూ కడుక్కోని, నుదుటి మీద జుత్తు కొంచెం తడుపుకొని. పేస్టుతో శుభ్రంగా పళ్లుతోముకొని, బట్టలు మార్చుకుని వచ్చేసేదాన్ని. ఈ రహస్యం మా వారిక్కూడా చెప్పలేదు వెక్కిరిస్తారని కాదు. నేను చేసిన పని తెలిస్తే నన్ను నూతి దగ్గిరికి లాక్కెళ్ళి గేదెను కడిగినట్టు కడిగేస్తారు.


నా అనుమానం నిజమైంది. బాత్‌రూమ్ లోంచి బైటకొచ్చేనో లేదో రామారావుగారు అడిగేరు "ఆసనాలు ఏవైనా వేస్తావా? పాలిచ్చే ముందు గుర్తు చేయడం మరిచిపోయేను క్షమించు."

వేస్తానన్న అబద్ధం, వెయ్యనన్న నిజం చెప్పలేక "మా ఊళ్ళో స్కిప్పింగ్...." అని గొణిగేను.

"యూ మీన్ స్కిపింగ్ (you mean skipping?) అన్నారు 'పి' వత్తకుండా ఈ ముసలాయనికి ప్రొనన్సియేషన్ పిచ్చోకటుందన్న మాట.

"స్కిపింగ్ మంచిదే కాని ఇవేవీ ఆసనాల సాటిరావు. స్వామి సహజానంద రాసిన పుస్తకం నా దగ్గిరుంది. నీకు గిఫ్ట్ (gift) గా ఇస్తాను. అది చదివి నువ్వు ఆసనాలు వెయ్యి మీ ఆయన చేత వేయించు. ఇంతకీ మీ ఆయన బొత్తిగా టెన్నిస్ (tennis) కూడా మానేసినట్టున్నాడు." అని ఆగేరు ఈ సహజానంద అనుకోని గండం.

ఏట్లో కొట్టుకు పోతున్న వాడికి పాము చుట్టుకున్నట్టుంది నా పరిస్థితి.




"సహజానంద అంటే నీకెవరో తెలిసినట్టు లేదు. అతగాడు చచ్చిపోయేక యిరవై రోజుల వరకూ అతని శవం పువ్వులా ఉండిట."

"ఆ తర్వాత కాయైపోయిందా?" అని గేద్దా మనుకున్నాను ఇంతకీ నేను చచ్చిపోయేక నా శవాన్ని ఎవరూ దాచాలన్న కోరిక నాకు లేదు.

ఈ రామారావుతో వ్యవహారం అంతా దొంగ యుద్ధంలా వుంది. ఎప్పుడు ఎక్కడ కొడతారో తెలియదు.

"దైవ ప్రార్థన ఏమైనా అలవా టుందా?" అని అడుగుతారను కున్నాను. కాని మళ్ళీ నాదే తప్పు సీత స్నానం కూడా అయిపోయినట్టుంది. ఇద్దరూ వాకిట్లో ముగ్గులు పెట్టండి కంటికీ, వంటికీ కూడా మంచిది. నెలగంట కూడా పెట్టేను." అని అతను అక్కణ్ణుంచి వెళ్ళిపోయేడు.

మరో విపత్తు. చిన్నప్పుడు పెట్టిన ముగ్గులా కిందటి జన్మలో పెట్టిన వాటిల్లా లీలగా గుర్తున్నాయి. వార పత్రికల్లో

టేబుల్ క్లాత్ మూలలకూ - ముగ్గులూ సెక్షన్ చూడడం అశ్రద్ధ చేసేను.

ఇంతలో సీత రెండు ముగ్గు డబ్బాలతో వచ్చింది. ఆ యింట్లో అన్నింటిలాగే అవి కూడా పెనుసైజులో ఉన్నాయి ఒక్కొక్క దానిలో మూడు వీశెల నూనె పడుతుంది.

ఒక డబ్బా నా కిచ్చి "మిఠాయి పొట్లం మీ కొవ్వా?" అని అడిగింది. కొంచెం పరాగ్గా వున్నానో ఏమిటో ఆ అమ్మాయి అన్న విషయం నాకు అర్థం కాలేదు.

"పోనీ సీతమ్మ వారి పాదమో?" అంది అప్పుడు అర్థం అయింది అవన్నీ ముగ్గుల పేర్లని.

నిజానికి నాకు వచ్చినది డైమాన్ ముగ్గుతో సహా మూడు. వాళ్ళ వాకిట్లో మూడు వందల మంది కన్నెపిల్లలకి ముగ్గుల స్కూలు పెట్టొచ్చు.

"నువ్వు పెట్టు చూసి నేను పెడతాను అన్నాను." ఆ పిల్లకి పెళ్ళి కాలేదు. అన నాలు వేసి, ఆవు పాలు తాగి మహా ఆరోగ్యంగా వుందేమో పిచ్చి పిల్లలాగ గెంతుతూ అవలీలగా రకరకాల ముగ్గులు పెడుతున్నది. నేను అల్ సో రేన్ (also ran)

తెల్లారే వరకు ఒంగి ముగ్గులు పెడుతూనే వున్నాం. అసేం వాకిలోగాని అర ఎకరా ఉంది. ఎంతసేపు పెట్టినా తరగదే!

అందుకే పల్లెటూరి వాళ్ళకి ఒళ్ళురాదు. కాని—అసలు ఒంగడమే అలవాటులేని. ముగ్గులయ్యేక, తిన్నగా నిల్చుందామంటే నడుం పైకి లేవదే! ముగ్గుల గండం దాటేనో లేదో, "సూర్యోదయం అయేక వేసిన పక్కవుంటే పరమ దరిద్రం" ఎప్పుడొచ్చేరోగాని—మా వెనకనిల్చున్న రామారావుగారు, భక్తిరంజని తార స్థాయిలో పెడుతూ. వెంటనే వెళ్ళి పిల్లల్ని లేపమని మాకు పురమాయించేరు. అంత చిన్న వయసులోనే ఇంత బద్ధకం వుండ కూడదనీ తెల్లారు జామునే లేపి రోజూ ఏ దండీలో. బస్కీలో (ఆడపిల్లల చేత కూడా!) తీయించమనీ. ఇప్పుడు గనక వాళ్ళు బద్ధకం బలిసిపోతే. మరి వాళ్ళ నింక దేవుడు కూడా బాగు చెయ్య లేడనీ. ఎవడూ పెళ్ళి చేసుకోడనీ వగైరా సలహాలు ఇస్తూనే వున్నారు నేను మేడ ఎక్కుతున్నంత సేపూ.

ఏమిటిది? మేడా! సింహాచలం కొండా ఇన్ని మెట్లేమిటి అనిపించింది నా ప్రాణానికి. లేచి రెండు గంటలపైనే అయినా అరకప్పు కాఫీ అయినా కడుపులో పడలేదేమో కాళ్ళు లొటలొటలాడి పోతున్నాయి కళ్ళు కూడా తేలిపోతున్నాయి. మెట్లు కదిలి పారిపోతున్నాయి రేపటి నుండి ఈ కాఫీ కేపైనా ఏర్పాటు చేసుకోకపోతే నా ప్రాణం యిక్కడే హరీమంటుంది. సగం పాలు పారబోసినా, సగమైనా తాగేనుకదా మరి యీ నీరసమేమిటి! పాలలో పోషక

పదార్థాలేగాని. హుషారు లేదు కాబోలు! ఎలాగైతేనేం అరగంట ప్రాకి దేకి మేడెక్కేను.

ఇంటి దగ్గరైతే 'స్కూలు టైమైనా లేవని పిల్లలు అప్పుడే లేచినట్టున్నారు. ముసుగులోనే కబుర్లు చెప్పుకుంటున్నారు. అలా ముసుగుల్లో పడుకున్న వాళ్ళని చూడగానే నాకు కోపమూ, అసూయా వచ్చేయి. "లేవండి, లేవండి పై వాళ్ళింటికి వచ్చినప్పుడైనా పెందరాళే లేవద్దా? వాళ్ళేమనుకుంటారు!" అన్నాను.

"అలక్ష్యంగా లేచేం అనుకుంటారు" అంది చిన్నది. అది తను ఆడిన ప్రతి మాటా జోకే అనుకుంటుంది వాళ్ళ నాన్న లాగ.

"అయ్యో పాపం. పసిపిల్లనమ్మా ఇన్నాళ్లూ చదివి, చదివి ఎంత అలసిపోయేరో. ఒళ్ళు తెలీకుండా పడుకున్నారు అని కూడా అనుకోవచ్చు" అంది పెదది.

"పై వాళ్ళింటికెళ్తే స్కూలుండదు. లేవడానికి స్కూలు టైముండదు" అంది రెండోది మళ్ళీ దానికి ఆర్నెల్లకే తిట్లతో సహా అన్ని మాటలూ వచ్చేసేయి

అదే మా ఇంటి దగ్గరైతే వాళ్ళమాటలకి నవ్వేసి వెళ్ళిపోయేదాన్ని. కాని ఇప్పుడు "ఆశక్తి దర్జనత్వం" అని నీరసం మీద కోపం వచ్చేసింది. వెంటనే వాళ్ళ ముసుగులు లాగేసి "కావుంది. కావుంది. లేవండి. ఆడపిల్లలకంత నిద్రేమిటి! వాళ్ళకి బుద్ధి లేకపోతే వాళ్ళమ్మకైనా వుండొద్దా అంటారు" అంటూ వాళ్ళ రెక్కలు పట్టుకొని లేవదీసేను

"మా మామెప్పుడూ చెప్పలేదు కాని మీకు లేదంటారు నాన్న" అంది చిన్నది.

వాళ్ళని లేవదీసేనేగాని వెంటనే కింద

---

ఓ భార్య భర్తలు తెగ తగువులాడుకుంటున్నారు. అతనికి వాకిట్లోంచి ఓ గాడిద ఓండ్ర పెట్టడం వినిపించింది భర్తకు.

"అదుగో! మీ చుట్టాలెవరో వచ్చినట్టుంది, నిన్ను పిలుస్తున్నారు" అన్నాడతను భార్యతో.

"అవును పెళ్ళయ్యాక ఏర్పడ్డ చుట్టాలు" అందామె ఏ మాత్రం తడుముకోకుండా.

—కె. హరిగోపాలకృష్ణ, హైదరాబాద్-27.

వేపపుల్లల తతంగం జ్ఞాపకం వచ్చింది వీళ్ళని వాటి బారినుండి రక్షించక పోతే వీళ్లు ఆ ముసలాయనతో వాదన పెట్టుకుంటారు. మేడంతా వెతికాను ఎక్కడైనా పీకున్నాయేమోనని రాత్రి తాగ దావిక పెట్టిన కూజాలో వీళ్లు కాక యింక చుక్క కూడా లేవు గుంటలిద్దర్నీ రెక్కపట్టి ఈడ్చుకెళ్ళి డాబా మీదే ఆ వీళ్ళే వర్ధి మొహాలు కడిగించేశేను

''కిందకెళ్ళి కొంచెం వేణ్ణీళ్లు వస్తా నువ్వు మంచి అమ్మవిట'' పెద్దది బులావు లేపింది

''అబ్బా యింత చన్నీళ్లైలా కడుక్కోవాలి బాబూ పళ్లు బ్రెషు కొట్టేస్తూంటేను'' చిన్నది గుణిసింది

''బ్రెషూ లేదు పోర్టుహేండూ లేదు నోరు మూసుకొని కడగండి నీలాంటి వాడేనట ఇంట్లో పెళ్ళాం లేకపోతే ఒనే అవ్వి పిల్చేడుట వేణ్ణీళ్లే లేకపోతే తేవడం ఏవిటి? గబగబా కానిచ్చి కిందికి పదండి. పాలుతాగుదురు గాని'' అంటూ పక్కలన్నీ ఎత్తేశేను అతనుగాని పైకొచ్చి మా పక్కలవల్లే దరిద్రం వస్తుందంటాదేమోనన్న భయంతో పిల్లలికి కాఫీ అలవాటు చెయ్యనందుకు నన్ను నేనే అభినందించుకున్నాను.

నేను కిందకి వెళ్ళేసరికి రామారావుగారు కాంభోజి ను పుస్తకాలు కాబోలు దిద్దుకుంటున్నారు అతని కంటపడితే వాళ్ళని కూడా వెంటనే స్నానం చెయ్యమంటారేమోనని భయంవేసి, వంటింట్లోకి వెళ్ళమని సంజ్ఞ చేసేను పిల్లలకి నా సంజ్ఞలు ఎప్పుడు పాటించాలో ఎప్పుడు అక్కర్లేదో మా వెధవలకి బాగా తెలుసు సీత ఎక్కడుందో తెలిస్తే బావుంటుంది మావారి జాడేలేదు ''సీత ఎక్కడుందో'' నాలో నేను అనుకంటున్నట్టు గొణిగేను

''సీతా! వస్తుంది అలా కూర్చోమ్మా పరవాలేదు మా కోడలెంతో నువ్వూ అంతే నాకు సీత పెరట్లో కూరలు కోస్తోంది అప్పటి కప్పుడు కోసిన కూరల్లో విటమిన్లు ఎక్కువగా ఉంటాయి కూర ఫ్రెష్‌ వుంటుంది మీకేం వుంది పట్టణాల్లో వారంరోతం కోసినవి యివేళ తింటారు అవి తిన్నా ఒకటే తినకపోయినా ఒకటే''

'ఈ సారి నుంచి తినడం మానేస్తాలెండి' అనలేదు నేను నాకు విపరీతంగా నిద్ర వచ్చేస్తోంది—మా ఇంట్లో ఎప్పుడైనా తెల్లారు జామున లేవ్వలసి వస్తే, అసలు మేమా రాత్రి పడుకోం కబుర్లు చెప్పుకుంటూనో చదువు కుంటూనో అర్ధమం దెబ్బలాడుకుంటూనో మేలుకొనే వుంటాం పొద్దున ఆరులోపలగాని లేస్తే యింక ఆవేళంతా డబల్ టైఫాయిడ్ వచ్చినంత నీరసంగా వుంటుంది అంచేత నేను నిల్చునే నిద్రపోతానేమో నన్న భయంతో కుర్చీలో చతికిలబడ్డాను పెద్దాయన ముందు కూర్చోవడం ఎందు

తులే అన్న పెద్దరికాన్ని నా పీరసం జయించేసింది. రామారావుగారు భక్తి రంజని. పొలం పనులు వింటూనే కాంబినేషన్లు దిద్దుకుంటున్నారు. ఈయనకీ మా పెద్దమ్మాయిలా రేడియో బేగ్ గ్రౌండు మ్యూజిక్‌లా వుండాలి కాబోలు. ఎటొచ్చీ మా అమ్మాయి—ఏ శ్రీలంక బ్రాడ్ కాస్టింగ్ కార్పొరేషన్‌కా వ్యాపార విభాగ్ హై—వింటుంది—ఇ త ను—ఆకాశవాణి, విజయవాడ—వింటున్నారు


"ఏదీ వీళ్ళింకా రాలేదా?" అన్నారు మా వారూ జగన్నాధాల నుద్దేశించి

"వచ్చినట్లు లేదు" వరండాలోకి చలి గాలి ఝుయ్‌మని వేసేస్తోందేమో—వేప గాలి పీలిస్తే వెయ్యేళ్ళు బతుకుతారట అంచేత వాకలంతా వేపతోట వేయించేర నా కసలు నోట్లోంచి మాటరావడం లేదు. గమకం తప్ప.

"వచ్చి వుండరే నేను మా వాడికి ఎంత కష్టపడి మప్పేననుకున్నావ్ యీ మార్నింగ్ వాక్ ఈ వయసులో గనుక రెగ్యులర్‌గా తెల్లారు జామున కనీసం మూడు మైళ్ళు నడిస్తే యింక వాడిశరీరం ఇనుమే డయబెటీస్ రమ్మన్నా రాదు. తుమ్మనైనా తుమ్మడు ఆఫ్ కోర్స్ మీ ఆయన యిక్కడున్నాళ్ళూ వెళే వాడనుకో ఇప్పుడా అలవాటు తప్పినట్టుంది మళ్ళీ కల్టివేట్ చేయించు నువ్వు కూడా వెళ్ళినా తప్పులేదనుకో కాని అది వాళ్ళకి ఇంట్లో పన్లుంటాయేమో" పు కాలు దిద్దుతూ రేడియో వింటూ నాతో మాట్లాడుతున్నారు ఇతనికి అష్టావధానం అతి ఈజీ

ఏం మాట్లాడాలో తోచక "ఊ" కొడ్తున్నాను కధ వింటున్నట్టు. ఇంతలో జగన్నాధం మా వారు దేవుడిలా ప్రత్యక్షమయ్యేరు—అందుకేనేమో మొగుడ్ని పతిదేవుడంటారు

మీ మార్నింగ్ వాక్ అర్ధం నాకుతెలుసులే అన్నట్టు చూశేను వాళ్ళ వేపు—హోటల్లో అరగంటకోసారి కాఫీ తాగటం



Benso is 2141 TEL

సిగరెట్లు కాల్చుకోవడం. ఎప్పుడు విసు గొస్తే అప్పుడు లేచిరావడం - యింతే కదా

'రేపటి నుండి నన్నూ తీసికెళ్ళండి మీతో నాకూ ఈ మధ్య ఒళ్ళు తెగవచ్చే స్తోంది" అన్నాను మా వారితో. నవ్వ కుండా వుండడానికి విశ్వ ప్రయత్నం చేస్తూ

"అవునా అబ్బాయ్ పాపం అమ్మా యిని కూడా తీసికెళ్ళండి రేపటి నుంచి" ఆర్డరు వేశేరు రామారావుగారు- పాపం తన పాతం అంకవేగం నా నెత్తి కెక్కి నందుకు సంతోషిస్తూ

మా వారూ, జగన్నాధం మొహాలు చూసుకున్నారు తరవాత నా వేపుకోపంగా చూశేరు ఆడదాని నవ్వు అసహాయంగా వున్న మొగాడ్ని ఎంత రెచ్చగొడుతుందో నా కప్పుడే అర్ధం అయింది అయినా మా వారి ప్రెసెన్స్ ఆఫ్ మైండ్ చెప్పుకో తగ్గది, వెంటనే 'ఆ చీకట్లో ఆడదానివి నువ్వు రావడమేంటి? పైగా చీకు కుక్క పిల్ల చలి మవ్వేం నడుస్తావు యీ చలిలో?" అన్నారు

"ఓయస్ అలాగే తీసికెళ్తాం రా" అనేస్తారేమోనని భయపడి ఛస్తున్న నాకు ఆ మాటలతో ధైర్యం వీళ్ళనో పట్టు పట్టాలన్న సరదా కూడా కలిగేయి ఏదో వాళ్ళవి ఏడిపిద్దామని అన్నానేగాని నిజంగా నేనా చలిలో బైట అడుగు పెట్ట గలనా? అరగజం దూరం నడవగలనా


"అబ్బ సింగినాదం, చీకటేంటి? మీకు లేని చీకటి నాకేనేంటి? అంతగా అయితే టార్చ్ తీసికెళ్దాం ఇంత పేపూ ముగ్గులు పెట్టలేమా? అప్పుడు లేని చలి నడవడాని కుంటుందా?" రెచ్చ గొట్టేను


జగన్నాధం నా మాటల్లోని అల్లరి పసికట్టిన్నట్టునాడు "రేపటి సంగతికదా తరవాత చూసుకుం" అతను మాట పూర్తి చేశేలోగా వంటింట్లోంచి 'ధాం" అన్న పెద్ద చప్పుడూ మా అమ్మాయి కెవ్వుమన్న కేకా వరసగా వినిపించేయి అందరికంటె ముందు పరిగెత్తింది నేనే వంటిల్లంతా పాల సముద్రంలా ఉంది మధ్యలో పాము మీద విష్ణుమూర్తిలా చిన్నది పీటెక్కి నిల్చుంది చేత్తో పాల గ్లాసు పట్టుకొని పెద్దదాని కాళ్ళ దగ్గిర పాలగాసు పడుంది దాని కాలి బొటన వేలు చితికి రక్తం పాలతో కలిసి పారు తోంది అది ఏడవడం కూడా మరిచి పోయినంత బెదిరిపోయింది

"మరి అక్కేమో పాలు తాగుదామని గ్లాసు తీసింది చెయ్యి చురికిందిట గబు క్కున ఎత్తేసింది గ్లాసు 'చిన్నదే సంజా యిషీ చెప్పుకుంది

ఎత్తేక ఏం చేస్తుంది? పాలు లీటరు ఖరీదు, గ్లాసు పిల్లకు బరువూను మా ఇంట్లో కప్పుపోతప్పు తాగరు పిల్లలు

మమ్మల్నందర్నీ చూసేక దానికి ఒంటి




మీదకి తెలివి వచ్చినట్టుంది. అప్పుడు లంకించుకుంది ఏడుపు దాన్ని ఓదార్చి, కాలు కడిగి డాక్టరు దగ్గరకి మోసుకు పోయేరు మా వారు, జగన్నాధం నాకే విటో మనసంతా చికాగ్గా అయిపోయింది ఏదో సరదాగా నాలుగు రోజులు గడిపి పోదామని వస్తే నిక్షేపంలాంటి పిల్లకాలు పచ్చడై పోయింది

''అంతే నమ్మా మనచేతిలో ఏంలేదు ఏ క్షణాన ఏం జరుగుతుందో చెప్పలేం కదా పిల పాపం లేచిన వేళ ఎలాటిదో కాని ఎంత దెబ్బ తగిలిందః ఎవరిమొహం చూసిందో కాని" అని జగన్నాధం తల్లి జాలిపడి తరవాత 'నీ కింకో చిన్న గ్లాసుతో యిస్తాగా పాపా'' అని మాచిన్న దాన్ని తీసుకొని పోయేరు ఆవిడదీ అద మనసే దాః

వెంటనే మా వెనకనే వున్న రామారావుగారు ''అంతేగా యీ కాలం పిల్లలకి అతిసున్నితం మహా సున్నితమూను

గాపెత్తి పాలు తాగలేకపోతే ఇంకవీళ్లేం సంసారాలు చేస్తారు? మా చిన్నప్పుడు ఆ వయసుకి చెరువునుండి గంగాళం అంత బిందెల్తో నీళ్ళు మోసేవారం " అని ప్రారంభించేరు

బిందెల్తో నీళ్ళు మొయ్యడం వేరు బిందెతో పాలు తాగడం వేరు అని ఆయనకు తెలీదు. ఆ తరవాత డాక్టరు దగ్గర కెళ్ళిన వాళ్ల రావడం, పిల్లలకి స్నానాలు, తలదువ్వడాలూ వగైరాలయ్యేసరికి దగ్గర దగ్గర పదైంది. నేనూ, సీతా చింత పిక్కలాడుతున్నాం. మా ఇంట్లో అయితే 9-30 వరకూ కాఫీ తాగుతూనే వుంటాం. పదయ్యేసరికి భోజనాలు చేసేస్తాం భోజనంగాని పది దాటి పది నిమిషాలు ఆలశ్యం అయితే మా వారికి తలనొప్పి. నాకు గుండెల్లో మంటా, పిల్లలకి శోషా వచ్చేస్తాయి

"అమ్మా, పదైపోయింది అన్నం తినేద్దావా?" అంది పెద్దది ఉత్సాహంగా చింతపిక్కలు లెక్క పెడ్తూ అది భోజనానికి ఒక నిమిషం వుండనూలేదు ఒక మెతుకు ఎక్కువ తిననూ లేదు

"అయిపోయింది పాపా! ఒక్క ఐదు నిమిషాలు బియ్యం కడిగిపడేశాను సీతా, కూరలు తరిగిచ్చే తల్లీ పిల్లలు ఆకలంటున్నారు పాపం " అని కేకేసారు జగన్నాధం అమ్మగారు వంట ఏ దశలో ఉందో మాకు అర్ధం అయిపోయింది పది గంటలకు అన్నం తినకపోతే యింక తర్వాత మాకు పంచ భక్ష్య పరమాన్నాలు పెట్టినా అక్కర్లేదు కాని చేసేదేం లేదు కనక నేనూ మా వారూ, జగన్నాధం కబుర్లు చెప్పుకుంటూ కూర్చున్నాం పిల్లలూ సీతా వాకిట్లో కాస్సేపు తిరిగేక పిల్లల్ని సీత దగ్గర ముగ్గులు నేర్చుకోమన్నాను మళ్ళీ అన్నం అంటారేమోనని భయంతో

"వంటైపోయింది పీటలూ, కంచాలూ పెట్టు సీతా పాపం పిల్లలు ఝూమై ఆకలంటున్నారు' అన్న కేకతో మాకు పోయిన ప్రాణాలు తిరిగి రావడం, పన్నెండు కొట్టడం ఒక్కసారి జరిగేయి ఊరికే కూర్చుని తింటే ఏం బావుంటుందని నేనూ సాయం చేద్దామని వంటింట్లోకి వెళ్ళేను మా ఇంట్లో వంట నిల్చునే చేస్తాను పద్ధన నిల్చునే ఏ పనీ వంగి చెయ్యలేను కుర్చీలో తప్ప నేలని గాని కూర్చున్నానంటే అయిదు నిముషాలయేక నా కాళ్ళు ఎక్కడున్నాయో వెదుక్కోవాలి అంత తిమ్మిరెక్కిపోతాయి.

సీత చకచకా ఒంగొని పీటలూ కంచాలూ మంచినీళ్ళూ పెట్టేస్తోంది సాయం చేద్దామన్న సత్సంకల్పమే గాని చేసే ఓపిక లేని నేను feebleగా (నీరసంగా) నవ్వేను సాయం చెయ్యనా అన్నట్టు నవ్వుదామనుకున్నాను కాని అలా నవ్వలేకపోయాను. ఓపిక పోయింది 'ముందు పిల్లలికి పెట్టు తరవాత మేం మగాళ్ళం తింటాం "అన్న

జగన్నాథం కేక వినగానే అతన్ని నేను కూపీ చెయ్యక పోవడానికి కారణం నా పీరనవే.

"ఎందుకు లేమ్మా అందరూ ఒక్క-సారే తినండి. నేను వడ్డిస్తాలే. సీతా, నువ్వూ కూడా కూర్చోండి" అపద్భాంధవుడిలా అన్నారు జగన్నాథం అమ్మగారు ఆవిడ అత్తకడుపు చల్లగా అమ్మకడుపు చల్లగా!

నాకూ మావారికి అవసరమైతే పీట మీద కూర్చుని తినే అలవాటుంది కాని పిల్లలకి పుట్టిన దగ్గిర్నుంచి (టేబుల్ మీల్స్) table meals అలవాటైపోయింది వాళ్ళని ఆ పీటలమీద కూర్చోపెట్టడానికి యజ్ఞం చేసినంత పనైంది. ఎలాగో నాకు చెరోపక్క- కూర్చోపెట్టుకున్నాను ఇద్దర్నీ

"చేతికి నోటికీ ఇంత దూరమైతే ఎలా అమ్మా!" నెమ్మదిగా గొణిగింది చిన్నది. "ఫరవాలేదు తల కొంచెం వంచు సగం దూరం తగ్గుతుంది." పెద్దది సలహా యిచ్చింది నా వీపు వెనక ఇద్దరూ గుడ గుడ లాడుతున్నారు.

ఎలాగైతేనేం వడ్డన పూర్తయింది. "భోం చెయండర్రా ఇప్పటికే లేట య్యింది" హెచ్చరించేరు ఆవిడ.

ఏం చెయ్యను! నా పిండా కూడు! అన్నీ ఏవిటో నల్ల నల్లగా. అకు పచ్చగానూ వున్నాయి వాళ్ళ ఇంట్లో ఏ పప్పుకూ పొట్టు తియ్యరుట విటమిన్‌లు పోతాయని బియ్యం కూడా స్వంత రోళ్ళతోను దంపిస్తారుట!

"ముందు ఒక్క- కడిలో ఉసిరి పచ్చడి తినండి కొంచెం నెయ్యివేసుకొని మొదటి ముద్ద ఉసిరి పచ్చడి తింటే రోజూ, విటమిను సి'deficiency (డెఫిషియన్సీ) అసలురమ్మన్నారాదు మనవాళ్ళు అవసరమైనవి తినడం మానేసి తరవాత మందులు మింగుతారు" ఆరోగ్య పాఠం మొదలైంది

---

ఒక చర్చి గేటు మీద "జాన్ ఈ రోజు సాయంత్రం గం॥ 4-30 ని॥కు స్వర్గానికి వెళ్ళిపోయాడు" అని నోటీసు పెట్టారు

మర్నాడు అదే స్థానంలో "జాన్ ఇంకా ఇక్కడకు రాలేదు. కంగారుగా ఉంది" అని నోటీసు ఉంది

—రంకిరెడ్డి రాము, కాకినాడ-3.

ఓహో ఆ నల్లముద్ద ఏమిటా అనుకున్నాను ఉసిరి పచ్చడన్న మాట

" రోజూ ఆకు కూరలు విధిగా తింటే వందేళ్ళు గ్యారంటీగా బతకొచ్చు అసలు మనం బతికేది regular habits (రెగ్యులర్ హాబిట్స్) మీదా, తినే తిండి మీదే కదూ ఆధారపడుతుంది? తినేది ఆరోగ్యమైనది ఔనా కాదా అని చూడాలి, ఆ తినేదేదో టంచన్‌గా టైముకి తినాలి, ఆకు కూరలూ పాలూ, పళ్ళ రోజూ ఎంత ఎక్కువ తీసుకుంటె అంత మంచిది కారం ఎంత తగ్గిస్తే అంత మంచిది అన్నం తక్కువా కూరలు ఎక్కువా తినాలి, నేను చెప్పిన పద్ధతి follow (ఫాలో) అవండి I will gurantee you a hundred years (ఐ విల్ గారంటీ యు ఎ హండ్రెడ్ హియర్స్) నూరేళ్ళు ఎందుకు బతకరో నేను చూస్తాను ,, పాఠం continue (కంటిన్యూ) అవుతూనే వుంది,

ముక్క కూర పప్పూ, బచ్చలి పులుసూ, గోంగూర పచ్చడీ, దేంట్లోనూ అసలు మిరపకాయ ముక్కైనా కనిపించలేదు దిష్టి తీసి పోసి వుంటారు అన్నీ ఉప్ప ఉప్పగా, పసరు పసరుగా వున్నాయి మా వారు స్నేహితులు విషం ఇచ్చినా విస్కీ ఇచ్చినా అమృతంలా గడగడా తాగేస్తారు, మధ్యలో "ఈ పప్పు ఎలా చేసేరో కనుక్కో ఈ ఉసిరి పచ్చడి ఎలా పెట్టేరో అడుగు" అని నాతో అంటూ వంటని తెగ మెచ్చుకుంటున్నారు ఎటొచ్చీ అన్నిటి దగ్గరా తగని పదును నాకే ఏదీ గొంతుక దిగడం లేదు కలపడం పక్కన పెట్టడం, ఆరోగ్య సూత్రాలు దేవుడెరుగు గాని ఈ తిండి తినడానికా వంద ఏళ్ళు బతకడం

వడ్డించి ఐదు నిముషాలు అయినా పిల్లలు ఏదీ ముట్టలేదు

"ఏం కావాలి తల్లీ మీకు?" అని ఆప్యాయంగా అడిగేరు జగన్నాథం తల్లి గారు

దసరా పద్యాలు వాళ్ళలా ఒక్కసారి ఇద్దరూ ' అన్నం' అన్నారు

నాకు తల కొట్టేసినట్టనిపించింది

' అది అన్నమేనమ్మా" అన్నారు జగన్నాథం అమ్మగారు

"ఏది? ఇదా? ' అంది పెద్దది పప్పు చూపిస్తూ,

"మా ఇంట్లో అబద్ధాలాడం" అంది రెండోది తెలివికీ ధారాళానికీ వాళ్ళ తండ్రికి వారసురాలని దాని నమ్మకం,

ఆ ఎర్రముద్ద అన్నమేనని వాళ్ళని నమ్మించడానికి ఉపక్రమించేను ఇక్కడ బియ్యం దంపించుకుంటారని బోధపరచేను

"ఎందుకూ అంది" మా రెండోది.

''మనింట్లో ఠబ్బుకుంటామా?' అడిగింది పెద్దది

ఎవరూ చూడకుండా ఒక సొంటి పిక్క పెట్టి ''అలా చేస్తేనే ఆరోగ్యం' అని అన్నాను

సొంటిపిక్క పని చేసింది. పిల్లలు భోజనానికి ఉపక్రమించేరు——

''అదీ. పిల్లలకి అలా ప్రతీది బోధపరచాలి'' అని రామారావుగారు మెచ్చుకున్నారు నన్ను

కడుపు నిండా మజ్జిగా అన్నం తినేదామనుకున్నాను ఆ మజ్జిగ చూసేక యింక బతకలేనన్న నిర్ధారణ కొచ్చేశాను గిన్నెలో ఏముందో కనిపించలేదు పైనంతా కొత్తమీరి ముక్కలూ, కరివేపాకు ముక్కలూ, పచ్చిమిరప అల్లం, కొంరి చెక్కు తేల్తున్నాది నోట్లో పెట్టుకుంటే సాయంత్రం లోపల ఎవర్నో ఒకర్ని కరి చేయడం ఖాయం అంత షల్లగా ఉంది మజ్జిగ పులుపు. నిమ్మకాయ పులుపు పోసి పాలు లేవేమో. మజ్జిగ సర్దలేదు అనుకుంటే తప్పకుండా క్షమించవచ్చు. కాని ఒక్కొక్కరు శేరు పాలు తాగుతున్నారు! ఇదీ ఆరోగ్య సూత్రమే అయి ఉండాలి.

మజ్జిగ దగ్గిరకి వచ్చేసరికి రామారావుగారు ఏదో శ్లోకం చదివేరు 'భోజన కాలే నారాయణస్మృతి'' అనుకున్నాను నన్ను అలా అనుకొని సంతుష్టి పడనివ్వకుండా ఆ శ్లోకానికి అర్థం చెప్పేరు ఆ శ్లోకంలో మజ్జిగలో వెయ్యవలసిన సామాన్ల లిస్టు ఉంది ఆ సామాన్లలో సగం నేనెప్పుడూ వినలేదు అవన్నీ వేసిన మజ్జిగ బ్రహ్మకి కూడా దొరకదట. శ్లోకం మళ్ళీ చదవమన్నారు మావారు శ్లోకం చదవడమే కాకుండా ''నీకు సంస్కృతం వచ్చును కదటోయ్ తర్వాత రాసి ఇస్తాన్లే' అని రామారావుగారు హామీ ఇచ్చేరు మా ఆయన హిపక్రసీ (hypocracy) చూస్తే నాకు వళ్లు మండిపోతోంది

''మజ్జిగలో యివన్నీ వేసుకుంటే అందులో వున్న దోషం పోతుంది'' సందేహనివృత్తి చేశేరాయన

ఇలా వేసుకుంటే నేనే పోతాను రోగి పోతే రోగమే లేదు

భగవాన్! ఈ ప్రకారం వారం రోజులు!!! ఇదేదో ప్రకృతి చికిత్సాలయంలో వున్నట్టుంది కాని కలవల్లో నరదాగా వున్నట్టు లేదు ఈ ప్రకారం రాత్రి కూడా తింటే రేపటినుండి మా వారు నన్నెత్తుకొని మేడ ఎక్కించి దింపాల్సిందే-నాకు శక్తి వుండదు దీనికేదో యాంటీడోట్ చూసుకోవాలి! పైగా మజ్జిగ అన్నంలో అరగజం పొడవు అరటిపండు తినమని వేసేరు. నేనసలు దేవుడి ప్రసాదమైనా సరే అరటిపండు తినను పైగా నీళ్ళ మజ్జిగా అన్నం ఓ అవకాయ

మొక్కైనా లేకపోతే దిగదు. సిగ్గువిడిచి అడిగేసేను "మీరు ఏ రకం ఆవకాయ పెట్టుకుంటారు?" అని ఏ రకం వున్నా వెయ్యండి అని అర్థం వచ్చేటట్టు

"ఆవకాయలు తినే మీరంతా ఇలా తయారవుతున్నారు అంతంత కారం తింటే పేగులు కురుపులై పోతాయి దాంతో హైపర్ ఏసిడిటీ గేస్ట్రిక్ కంప్లయింట్సు వగైరాలు వస్తాయి మా ఇంట్లో ఆవకాయ సంబంధం అసలు పెట్టనివ్వను" పాఠం మళ్ళా మొదలైంది

ఆవకాయ ఆశకూడా పోయింది ఏదో ఒకటి తినకపోతే పీటమీదనుంచి ఎవరైనా లేవదియ్యాలి అంచేత కళ్ళు మూసుకొని పురట్లో మా అమ్మమ్మ పెట్టిన శొంఠి గుండ అన్నం ఎలా మింగేనో-అలా మింగేను నోటికి రుచి తెలీనంత గబగబా పొద్దున తాగిన పాలు ఇంకా గొంతుక లోనే వున్నాయి పోన్లే ఈ మజ్జిగతో కలిపి తోడుకుపోతాయి అనుకున్నాను ఎలాగైతేనేం అన్నయజ్ఞం పూర్తి అయింది

పిల్లలు మేడ మీదికి పోయేరు పెద్ద వాళ్ళం అందరం ముందు హాల్లో కూర్చు న్నాం చాపలు వేసుకొని పొద్దుటినుంచి తిండి సరిగాలేదు-తెల్లారకుండా లేవడం విన్నంతా ప్రయాణం-ఇవన్నీ కలిపి నా మొహం పీక్కుపోయింది గోడకి నడుం చేరవేసేను. రామారావుగారుమాత్రం హాలు మధ్య మఠం వేసుకొని గుళ్ళో లింగంలా కూర్చున్నారు

"అమ్మాయి మొహం వాడినట్లు పీర సంగా వుందేమిటి? అన్నం కూడా సరిగ్గా తినలేదు మనిషి వాడినట్లు కనిపిస్తోంది కొడుకు గాని పుడతాడేమిటి అమ్మాయి?" జగన్నాథం అమ్మ నవ్వుతూ అని మా వారివేపు చూసేరు మావారు "అదేమో బాబూ - నాకేం — తెలీదు" చూపొకటి నా మీద విసిరేరు.

సిగ్గులేకపోతే సరి నా సంగతి తెలిసుండే వేళాకోళం. వెకిలితనవూను

"నా కొడుకు సంగతి దేవుడెరుగు ఇంకా ఇలాగే ఉంటే నేను మా వారి రెండో పెళ్ళానికి కొడుకై పుట్టేస్తాను" అనుకున్నాను

ఇంతలో ఒక పెద్ద తమలపాకులు "పాందాన్" డబ్బాతో వక్కపొడీ, సున్నం వగైరా తెచ్చి మా ముందు పెట్టింది సీత.

"తాంబూలం వేసుకోండర్రా" జగన్నాథం ఆకులు తీసుకుంటూ అన్నాడు

"నాకసలు అలవాటు లేదు" బిక్కగ్గా అన్నాను. వక్కపొడి తీసుకుంటూ.

"పోనీ ఇప్పుడు చేసుకో. అన్నం అరగడానికి తాంబూలం వేసుకొని తీరాలి విధిగా మన పూర్వులు కర్పూర తాంబూలం వగైరాలు వేసుకునేవారు. మనకే




వుంది: మామూలు తాంబూలమే, అయినా జీర్ణశక్తి 'రామారావుగారి పాఠం వార పత్రిక సీరియల్ లాంటిది

అసలు నేనేమైనా తింటేగదా జీర్ణం అవడానికి, ఆకులు వేసుకుంటే గొంతుకలో పట్టేస్తుంది నాకు

"మా ఆవిడకి మంచి అన్నదేదీ సహించదు లెండి. వక్కపొడి మాత్రం నవుల్తుంది." అన్నారు మా వారు ఈయన్ని చంపేస్తే ఏకం(న్నా పాపం వుందా'

చూడమ్మాయ్ వేసుకుంటే ఆకులతో కలిపి వేసుకో అంతేగాని ఒట్టి వక్కపొడి వేసుకుంటే రక్తం విరిగిపోయి పాండు రోగం పట్టుకుంటుంది—నవుల్తున్న వక్కపొడి ఉమ్మెయ్యాలో మిం

గెయ్యాలో తెలీలేదు నాకు-పట్టుకుందంటే

"అలా పారం చెప్తూనే అప్పటి కప్పుడు మేకలా అరకట్ట ఆకులు నమిలే శేరు రామారావుగారు వక్కపొడి ఎక్కువైందని ఆకులూ ఆకులెక్కువైయ్యేయని సున్నపుముద్దా ఈ రెండూ ఎక్కువైయ్యేయని మళ్ళీ వక్కపొడీ, యిలా నవులుతూనే వున్నారు నేనసలే నీరసం మీద వున్నానేమో-వాళ్ళు మాట్లాడుతున్నా చాప మీదే నడుం వాల్చి అలా నిద్దరపోయేను బహుశా నాకు నిజంగానే కొడుకు పుడతాడను కున్నారేమో ఊరుకున్నారుగాని లేకపోతే అన్నం తినగానే నిద్ర పరమ దరిద్రం" అని రామారావుగారు నన్ను లేపేసి వుందురు

నాకా నిద్రలో-గంగాళాల్తో కాఫీ జాడీల్తో ఆవకాయ కనిపించేయి నేను మళ్ళా నిద్ర లేచేసరికి సాయంత్రం ఐదు కావస్తోంది అసలు నా అంతట నేను లేవలేదు "ఎవరో ఫ్రెండ్సు దగ్గరికి వస్తామని చెప్పేను. లే లే. వేగం తయారవు' అని మా వారే లేపేసేరు అసలు నా కెక్కడికీ కదలాలనిలేదు మా ఊళ్ళో అది కాఫీ టైము అర్జంటుగా అర కప్పైనా కాఫీ పడకపోతే లాభం లేదు ఆ మాటే మా వారితో అన్నాను ఆయన అప్పుడు మంచివారే పాపం, "తోవలో హోటల్లో తాగుదాంలే రా" అన్నారు తాగినా తాగకపోయినా తాగుతానన్న హుషారు నన్ను పావుగంటలో తయారయ్యేట్టు చేసింది. పిల్లలిద్దరూ సీత దగ్గర ముగ్గులు వేర్చుకుంటూ వున్నారు బతికేం అనుకున్నాను—ఇప్పుడు వాళ్ళని రెడీ చేస్తూ కూర్చుంటే కాఫీకి ఆలశ్యం అవుతుంది కడుపున పుట్టిన వాళ్లే బరువైపోవడం అంటే యిదే కాబోలు!

ఆ సాయంత్రం ఐదున్నరకి నేనూ, మా వారూ స్నేహితుల ఇంటికి బయల్దేరేం తోవలో ఆ పల్లెటూళ్ళో ఉన్న ఒకే ఒక పాక హోటలుకి వెళ్లేం కాని తానొకటి తలుస్తే హోటలు వాడొకటి చేస్తాడు కాబోలు- అది పల్లెటూరవడం వల్ల సాయంత్రం పాలు ఆరు దాటితేగాని తియ్యరుట ఆ వేళ పొద్దున పాలు ఇందాకనే విరిగిపోయాయిట "అంచేత ఆరు దాటేక రండి బాబూ మాంచి కాఫీ ఇస్తాను అన్నాడు హోటలువాడు అప్పటిదాకా బతికుంటే వస్తాంలే అనుకుంటూ ఉసూరుమంటూ ఫ్రెండింటికి వెళ్లేం వాళ్ళతో మాటాడుతున్నానేగాని ఏం మాటాడుతున్నానో తెలియడం లేదు అస్తమానం వాచీ చూస్తున్నాను ఆరెప్పుడవుతుందా అని పావుగంటయింది ఇంతలో ఆ ఫ్రెండు భార్య కప్పుల్తో కాఫీ తెచ్చింది నా సంతోషం ఏమని వర్ణించను! అది అనుభవించాలేగాని చెప్పనలవికాదు పొద్దుటినుంచి ఉన్న నీరసం ఏమైందో పరమ హుషారొచ్చేసింది! "ఏమండేవండీ! మరొక కప్పు కాఫీ ఇవ్వరా" అని అడగాలనిపించింది

తిరిగి వచ్చేటప్పుడు ఒక చిన్న instant coffee (ఇన్‌స్టాంట్ కాఫీ) టిన్నూ ఒక ఫ్లాస్కూ ఒక సంచీ ఆ స్నేహితుడి దగ్గర మా వారే పుచ్చుకుని సంచిలో ఫ్లాస్కూ, టిన్నూ పెట్టి ఇంటికి తెచ్చి మేడమీద మా గదిలో మా వారే పెట్టి ఎవ్వరికీ తెలియనివ్వకు అని వార్నింగిచ్చేరు ఆ తర్వాత అక్కడున్నన్నాళ్ళూ పొద్దున్నే వాళ్ళిచ్చిన పాలు తీసుకొని పిల్లల్ని లేవుతానన్న మిషతో మేడమీదకు పారిపోయి కొన్ని పాలతో కాఫీ కలుపుకొని తాగి మిగిలినవి ఫ్లాస్కులో పోసి అరగంట అరగంటకి మేడమీదకు పారిపోయి, తాగేదాన్ని

ఆ వేళ మేము తిరిగివచ్చేసరికి రామారావుగారు భోంచేసి వీధి వాకిట్లో పనిష్మెంట్ (punishment) ఆయన సిపాయిలా ఒక్కరూ కవాతు చేస్తున్నారు అప్పటికప్పుడే ఆయన భోజనం అయిపోయిందట, మా ఆరోగ్యాల మీద మాకు ఏమాత్రం శ్రద్ధ ఉన్నా మావీ అయిపోయి ఉండేవట మా ఆరోగ్యాలమీద శ్రద్ధలేకపోయినా పిల్లలమీద శ్రద్ధ ఉన్నా అంతేనట (After supper walk a mile. To sleep with the lamb (B-silent) (ఆఫ్టర్ సప్పర్ వాక్ ఎ మైల్ టు స్లీప్ విత్ ది లామ్) అన్న పాశ్చాత్య సూత్రాల్లోకూడా అతనికి నమ్మకం ఉందిట ఇతగాడు నిజంగా ఇంటర్నేషనల్ మానియక్ (పిచ్చివాడు) అనిపించింది, ఆయన మేష్టారు అవడంవల్ల మనస్సులో ఎర్రపెన్సిలు ఉంటుంది, దానితో అతను ఎవరు ఏది అన్నా, పనివా రైతు మార్కో, తప్పు మార్కో పెడుతూనే ఉంటారు

భోంచేసి రండి'' అన్నారాయన

నేను రాలేదు భోంచేసి దొంగతనంగా మేడ ఎక్కిపోయేను మా వారు మాత్రం వెళ్ళి మరో గంట ఆరోగ్య సూత్రాలు బుద్ధిగా నేర్చుకున్నారు

ఆ తర్వాత అక్కడున్న వారం రోజులూ కేవలం కాఫీ మీదే బతికేను ఆ వారం రోజులూ ఆరోగ్య పారాలు అవుతూనే ఉన్నాయి ఆ పారాల

---

ప వి ఈసారి యీ చిత్రంలో ప్రత్యేకతేమిటీ?

నిర్మాత రీలుకో రేప్ సీన్ చొప్పున చిత్రం మొత్తంలో పద్దెనిమిది రేప్ సీన్లుంటాయి

—వెలిచీటి శ్రీనివాసరావు, కాకినాడ-1

ప్రకారం మేము తినేవన్నీ విషపదార్థాలే. (A sound mind in a sound body) (తనువు ధృఢం వుంచేసే మనసు ధృఢం) వగైరా సూక్తులు చాలా నేర్చుకున్నాం. కలవలై ఇంటికి వచ్చేసరికి వన్నెవరూ పోల్చుకోలేనంత జబ్బురూపు వచ్చేసింది.


## 3

శ్రీ జగన్నాధంగారి ఊరువెళ్ళడం ఘట్టం అది holidaying (హాలిడేయింగ్) కాకుండా కేవలం punishment (పనిష్మెంటు) అయిపోయింది నాకు. నన్నే విధంగానూ ఓడించలేని మా వారికి అది గొప్ప విజయం అయింది.

మళ్ళీ జగన్నాధంగారి ఊరవేసరికి నాకు అదంతా జ్ఞాపకం వచ్చింది. క్రితం సారి చిన్నపిల్లలుకాబట్టి నేను చెప్పినట్లు విని నా పరువు కాపాడేరు. ఇప్పుడైతే ఆ ముసలాయనతో నువ్వెంతవని వాళ్ళ హక్కుల గురించి సుప్రీంకోర్టుకు వెళ్ళిపోతారు. అతనికూడా ఇంకా వాదస్తం వచ్చేసి వుంటుంది. నాకెంతమాత్రం ఇష్టంలేదు కాని తర్వాత పుట్టిన మొగపిల్లలు మావారి ద్వారా ఇదివరకు మేము వెళ్ళినప్పుడు జరిగినవన్నీ చిలవలు పలవలుగా విని ఉన్నారేమో- తప్పకుండా అక్కడికే వెలాం. అదేమిటో మేమూ చూస్తాం అన్నారు. అతని అంతేమిటో తేలుస్తాం అన్నారు. వాళ్ళన్న ప్రతిదానికి మావారు తందాన అన్నారు. 'వాళ్ళింటికి వెళ్ళి వాళ్ళ అంతు చూడ్డమేమిటి? మీకేం పొయ్యేకాలాలు? అతనిల్లు- అతనిష్టం- తప్పు' అని నేను నాలుగు దులిపేసు నేను. "నువ్వేం భయపడకు నాపిల్లలికి నీ పోలిక. మీ నాన్న పోలికా రాలేదు. వాళ్ళు gentlemen (జంటిల్మెన్) వెళ్దాం అంతగా ఎప్పుడు వుండలేకపోతే అప్పుడే వచ్చేదాం—అన్నట్టు ఎందుకేనా మంచిది Instant coffee (ఇన్స్టంట్ కాఫీ) పట్టుకో నాలుగు బిస్కట్ పాకెట్లుకూడా పట్టుకోండ్రా పిల్లలూ" judgement (జడ్జిమెంటు) చెప్పేశారు మా వారు. మరి appea (అప్పీలు) లేదు

## 4

మొత్తానికి మళ్ళీ జగన్నాధం ఊరుకి వెళ్లాం ఈసారి కుక్కని కూడా తీసుకెళ్ళేం. excess (ఎక్సెస్) పాలు తాగడానికి జగన్నాధమే మమ్మల్ని ...ve (రిసీవ్) చేసుకున్నాడు. మూడు నిమిషాల్లో రామారావుగారు తువ్వాలుతో చేతులూ మొహం తుడుచుకుంటూ వచ్చి కుర్చీలో కూర్చున్నారు. మనిషిలో ఎటువంటి మార్పూ లేదు. పూర్వంలాగే LIC ఎడ్వర్టైజ్మెంటులాగే ఉన్నారు. నా అంచనా రైటయితే అతనికి డెభ్భై ఏళ్లుండాలి. కాని అప్పుడే యాభై వెళ్ళిన వాడిలా ఉన్నారు. పూర్వంలాగే కుర్చీలో వెనక చేరబడకుండానే తిన్నగా మేకు దిగగొట్టినట్లే కూర్చున్నారు. మమ్మల్నిం




దరిని ఒక్కసారి కలయజూసి "ఎలా వుంది నీ ప్రాక్టీసు డాక్టర్?" అని మా వారిని ప్రశ్నించేరు "ఇతను డాక్టరు కాదు నాన్నా' అని మాత్రం జగన్నాథం చెప్పేడు

"మొదలయ్యిందీ నేనన్నది కాదనడం నా కెందుకీ గోల. అమ్మాయ్ రుక్మిణీ నాకు వడ్డించెయ్" అన్నారు.

జగన్నాథం భార్య రుక్మిణి వచ్చి ద్వారంలో అతనికి కనిపించకుండా నిలబడి అతను (రామారావుగారు) అప్పుడే భోంచేసేరని జగన్నాథానికి సంజ్ఞలతో చెప్పింది

"మవ్వ భోంచేసేవేమో ఆలోచించు నాన్నా" అన్నాడు జగన్నాథం

"ఆఖరికి ఈ స్థితికి దిగజారుతావను కోలేదు సాయంత్రంలోగా పెద్దలకి బురు పెట్టు, వంవకాలై పోదాం నాకు వండే ఓపిక దానికింకా ఉందిలే" అంటూ చటుక్కున లేచివెళ్ళి ముందు వాకిట్లో ఒక చెట్టుకు పాళెం (పళ్లెం) మళ్ళీ తవ్వడం ప్రారంభించేరు

జగన్నాథంవేపు తెల్లబోయి చూసేం మేమంతా

'దగ్గర దగ్గర మూడేళ్ళయింది ఇదే ధోరణి మీకు రాయటం మానెయ్యాలనే మానేశాను' అన్నాడు జగన్నాథం